# కారులో తరలిస్తున్న 8.5 క్వింటాళ్ల నల్లబెల్లం స్వాధీనం

**• రాజస్థాన్‌కు చెందిన నిందితుడి అరెస్ట్: విలువ రూ. 93 వేలు: తొర్రూరు ఎస్సై మహేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే 31:** తొర్రూరు పట్టణ పరిధిలో ఆదివారం ఉదయం భారీగా తరలిస్తున్న నిషేధిత నల్ల బెల్లం, పట్టికను పోలీసులు పట్టుకున్నారు. కారులో గుట్టుచప్పుడు కాకుండా రవాణా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, రూ. 93,000 విలువైన సరుకుతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తొర్రూరు సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) మహేందర్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. ఆదివారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో ఎస్సై మహేందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి తొర్రూరు – తిరుమలగిరి క్రాస్‌రోడ్డులోని పాల కేంద్రం వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. అదే సమయంలో తిరుమలగిరి వైపు నుంచి తొర్రూరు వైపు వస్తున్న తెల్లటి స్విఫ్ట్ కారు (GJ 05 JB 0969) డ్రైవర్ రోడ్డుపై పోలీసులను చూసి తడబడ్డాడు. వెంటనే కారును పక్కకు ఆపి పారిపోయేందుకు ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసు సిబ్బంది అతడిని ఛేజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తిని రాజస్థాన్ రాష్ట్రం, భార్మేర్ జిల్లా, కేకర్ గ్రామానికి చెందిన జాకర్ గణపత్ (32)గా గుర్తించారు. ప్రస్తుతం అతను మహబూబాబాద్‌లోని నరసంపేట రోడ్డులో నివాసముంటూ రైలింగ్ పనులు చేస్తున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో, కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ సమీపంలో ప్రభుత్వ నిషేధిత నల్ల బెల్లం, పట్టికను కొనుగోలు చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. ఈ సరుకును డోర్నకల్ పరిసర ప్రాంతాల్లోని తండాల్లో నివాసముండేవారికి ఎక్కువ ధరకు విక్రయించేందుకు తరలిస్తుండగా పోలీసులకు దొరికిపోయాడు. సదరు కారును తనిఖీ చేయగా.. అందులో 17 బస్తాల నల్ల బెల్లం (సుమారు 8.50 క్వింటాళ్లు), ఒక బస్తా పట్టిక (50 కేజీలు) లభ్యమయ్యాయి. వీటి మొత్తం విలువ సుమారు రూ. 93,000 ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. చట్టవ్యతిరేక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# గంజాయి విక్రయించిన, సరఫరా చేసిన కఠిన చర్యలు: సీఐ రవీందర్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 31:** గంజాయి విక్రయించిన సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బయ్యారం సీఐ రవీందర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు బయ్యారం సర్కిల్ పరిధిలో శనివారం రాత్రి ప్రత్యేక గస్తీ నిర్వహించారు. ఈ సందర్భంగా బయ్యారం సీఐ రవీందర్ ఆధ్వర్యంలో బయ్యారం ఎస్సై ప్రశాంత్, గార్ల ఎస్సై సాయి కుమార్, పోలీసు సిబ్బంది సంయుక్తంగా అర్ధరాత్రి వేళల్లో గంజాయి వినియోగానికి ఆస్కారం ఉన్న అనుమానిత ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలు, గ్రామాల శివార్లు, అటవీ ప్రాంతాలు, చెట్ల పొదలు, ఖాళీ స్థలాలు జనసంచారం తక్కువగా ఉండే అంతర్గత ప్రాంతాల్లో ప్రత్యేక గస్తీ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గార్ల-బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. రవీందర్ ఆధ్వర్యంలో, బయ్యారం ఎస్సై ప్రశాంత్ బాబు, గార్ల ఎస్సై సాయి కుమార్, సివిల్ డ్రెస్సుల్లో ఉన్న ప్రత్యేక వాహనాలపై అనుమానిత ప్రాంతాల్లో రహస్య గస్తీ నిర్వహిస్తూ, గంజాయి సేవించడం, విక్రయించడం, రవాణా చేయడం వంటి కార్యకలాపాలపై నిఘా పెట్టారు. అదేవిధంగా గుంపులుగా సమావేశమవడం, వికృతంగా ప్రవర్తించడం, రహస్య ప్రదేశాల్లో గుమికూడటం వంటి చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎల్. రవీందర్ మాట్లాడుతూ, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి పాల్పడే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మత్తు పదార్థాలకు బానిసైన యువతకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సెలింగ్, వైద్య చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక బృందాలతో నిరంతర గస్తీలు, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గంజాయి వినియోగదారులు, విక్రయదారులు సరఫరాదారులపై కఠిన చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా మహబూబాబాద్ జిల్లా పోలీసు హెల్ప్‌లైన్ 8712656999 కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల నిర్మూలనకు ఇలాంటి ప్రత్యేక రాత్రి గస్తీలు, ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.



# పదవ తరగతి విద్యార్థి జీవితానికి కీలకమైన మైలు రాయి

**- పురపాలక సంఘ చైర్పర్సన్ గుగులోత్ జ్యోతి**






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 31:** పదవ తరగతి విద్యార్థి జీవితానికి మైలురాయి వంటిదని పురపాలక సంఘ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి అన్నారు. ఆదివారం పురపాలక సంఘ పరిధిలోని 36వ వార్డులో గల శ్రీ చైతన్య పాఠశాలలో జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాల టాపర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కార ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పురపాలక సంఘ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ లిలిహాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ మాట్లాడుతూ, "పదో తరగతి జీవితంలో ఒక కీలకమైన మైలురాయి. ప్రతిభా పురస్కారాలు అందుకుంటున్న విద్యార్థులు తమ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో ఈ విజయాన్ని సాధించారు. విద్యార్థుల విజయం వెనుక తల్లిదండ్రుల త్యాగం, ఉపాధ్యాయుల అంకితభావం ఎంతో గొప్పది. నేటి విద్యార్థులే రేపటి భారత దేశ భవిష్యత్తు. మీరు సాధించిన ఈ విజయం ఇక్కడితో ఆగిపోకుండా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ విద్యతో పాటు మంచి విలువలను కూడా అలవర్చుకోవాలి. ప్రతి విద్యార్థి తన కలలను సాకారం చేసుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దిలీప్, నర్ర సంధ్య , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్నారి మ్రిదారాజ్ మొదటి పుట్టినరోజు వేడుకలు



**• హాజరై ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే 31:** తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్ చకిలేల అలివేణి – నాగరాజు దంపతుల మనవరాలు, బిఆర్ఎస్ యువ నాయకులు చకిలేల మణిరాజ్ – రాధా దంపతుల గారాల పట్టి చిన్నారి మ్రిదారాజ్ మొదటి పుట్టినరోజు వేడుకలు శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగాయి. హైదరాబాద్ గండిపేటలోని 'ఓగా కన్వెన్షన్ హాల్' లో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని, చిన్నారి మ్రిదారాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో

# చిన్నారులను ఆశీర్వదించిన చిన్న నాటి బాల్య మిత్రులు

**• తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్**



**తొలిఅక్షరం/నెక్కొండ మే 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి వరంగల్ రోటరీ క్లబ్ లో చిన్ననాటి బాలయ్య మిత్రుడు అయినటువంటి రాకం రవి కూతురు రాకం శ్రీ హర్షిత పటేల్, శ్రీ నీర్ పటేల్ ల సారీ ఫంక్షన్, దోతి కట్టించుట కార్యక్రమంలో బాల్య మిత్రులందరికీ ఆశీర్వదించడం జరిగింది . మిత్రుడు రాకం శ్రావణి- రవి పటేల్ ల ఆహ్వానం మేరకు బాల్య మిత్రులందరూ కలిసి చిరు సత్కారంతో సత్కరించారు. చిన్నారుల ను ఆశీర్వదించిన వారిలో బొడ్డుపెల్లి సతీష్ హనుమాన్ రేడియం ఫ్లెక్స్ ప్రింటర్ నెక్కొండ , ఆత్మకూరి శ్రీనివాస్ ఎల్ ఐ సి, ప్రై, ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ , బొడ్డుపెల్లి సమ్మ య్య, చీనూరి స్వామి, కొయ్యడ సుధాకర్ తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం , కందుల జీవన్ కుమార్ టీసీఎన్జీవోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి , గూగులోతు శేఖర్ పిజిటి ఇంగ్లీష్ మోడల్ స్కూల్ నెక్కొండ మరియు బాల్య మిత్రురాలు శైలజ, తిరుమల,లక్ష్మీకాంత,నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

**• కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్**



**తొలి అక్షరం/నర్సింహులపేట మే 31:** రాష్ట్రంలో పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఐదు రాష్ట్రాలలో ఎలక్షన్లో ప్రధానమంత్రి అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజలపై భారం పడిందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు మేలు చేయడం కోసం ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని దేశంలో నిత్యవసర వస్తువుల రేట్లు పెరిగి సామాన్య ప్రజల బతుకులు రోడ్డుమీద పడ్డాయని అన్నారు. తక్షణమే ప్రధానమంత్రి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించకుంటే రాబోయే రోజుల్లో మండల స్థాయిలో కూడా ధర్నాలు పెద్ద ఎత్తున చేసి ధరలు దిగేవచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటాలు ఆపదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్ , అల్వాల శ్రీనివాస్ , ఉపసర్పంచ్ కాస యాకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు చల్ల మధు, నాగమణి,దోమల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి పి సైదులు),మే31:** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఉప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రామంతాపూర్ ఎడిఆర్ఎం లైన్ పరిధిలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి మృతదేహం పడి ఉండటం గమనించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులను విచారించగా సదరు వ్యక్తి ఆ ప్రాంతంలో భిక్షాటన చేస్తూ జీవనం సాగించేవాడని తెలిసింది. మృతుడి వయస్సు సుమారు 55 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉంటుందని మృతదేహంపై ఎలాంటి దుస్తులు లేవని పోలీసులు పేర్కొన్నారు. అతని గుర్తింపునకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఉప్పల్ పోలీసులను సంప్రదించాలని కోరారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# 'నీ ఏడుపే బీజేపీకి శాపం'.. ఈటలకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు.. బీజేపీ చీఫ్ రియాక్షన్



**న్యూఢిల్లీ :** బీజేపీలో అంతర్గత పోరు మరోసారి బహిర్గతం అయింది. ఈటల రాజేందర్‌కు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు అంటించడం తీవ్ర కలకలం రేపు తోంది. ఈటల రాజేందర్‌కు బీజేపీలో ఎన్నో అవకాశాలు ఇచ్చినప్పటికీ.. ఆయన మాత్రం తన సొంత ఇమేజ్ ఉందని చెప్పుకుంటున్నారని ఆ ఫ్లెక్సీల్లో పేర్కొన్నారు. అయితే ఈ ఫ్లెక్సీలను ఎవరు ఏర్పాటు చేశారు, దీని వెనుక ఎవరు ఉన్నారనే చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పందించారు. తెలం గాణ బీజేపీలో విభేదాలు తారస్థాయికి చేరుకున్నట్లు తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా పాత నేతలు, కొత్త నేతల మధ్య గ్యాప్ ఉందంటూ వార్తలు వస్తున్న వేళ.. తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను టార్గెట్ చేస్తూ.. ఫ్లెక్సీలు వెలియడం తీవ్ర చర్చనీయా ంశంగా మారింది. మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై ఈ ఫ్లెక్సీలు అంటించి ఉండటం గమనార్హం. ఆ ఫ్లెక్సీలు సోషల్ మీడియాలో తెగ వైరల్ కావడం, వార్తలు చక్కర్లు కొట్టడంతో.. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు రియాక్ట్ అయ్యారు.ఆ ఫ్లెక్సీల్లో ఈటల రాజేందర్ లక్ష్యంగా రాతలు ఉండటం గమనార్హం. 'నీ ఏడుపే బీజేపీకి శాపం' అనే హెడ్డింగ్‌తో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ఈటల రాజేందర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి రాలేదని.. ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిం చలేదని.. కేంద్రమంత్రి పదవి దక్కలేదని ఈటల రాజేందర్ అసంతృప్తి వ్యక్తం చేస్తునా ్నరంటూ ఆ ఫ్లెక్సీల్లో పేర్కొన్నారు. ఈటల రాజేందర్‌కు 2 చోట్ల ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించడంతో పాటు.. రెండు చోట్ల ఓడిపోయిన తర్వాత కూడా మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ కూడా ఇచ్చింది బీజేపీ పార్టీనేనని గుర్తు చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గెలుపొందిన తర్వాత కూడా.. తన ఇమేజ్‌తోనే గెలిచాను అని ఈటల రాజేందర్ చెప్పడం రాజకీయ నైతికత కాదని ఆ ఫ్లెక్సీల్లో విమర్శలు గుప్పించారు. అదే సమయంలో బీసీ నాయకుడు ఎదుగుతుంటే అసహనం ఎందుకని.. ఎంపీ ధర్మపురి అరవింద్‌కు లభిస్తున్న ఆదరణను చూసి కడుపుమంట ఎందుకని అందులో ప్రశ్నించారు. తాను బీసీ నాయకుడిని.. తానే ప్రత్యామ్నాయం అనే భావన నుంచి బయటకు రావాలని ఈటల రాజేందర్‌కు సూచిస్తూ ఫ్లెక్సీల్లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఫ్లెక్సీలకు సంబంధించిన ఫోటోలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. అసలు వాటిని ఎవరు ఏర్పాటు చేశారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి వెనుక ఉద్దేశం ఏంటి అనేది ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది.

ఈ ఫ్లెక్సీల వ్యవహారం రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతున్న వేళ.. తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు స్పందించారు. తెలంగాణలో రోజురోజుకూ బీజేపీ బలం పెరుగుతోందని ఓర్వలేక ఇతర పార్టీలకు చెందిన నేతలు, బయటి వ్యక్తులు ఇలాంటి పనులు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీలో ఎలాంటి విభేదాలు లేవని తేల్చి చెప్పారు. తమ పార్టీ నేతల మధ్య విమర్శించారు.

# బక్రీద్ నాడు ఫ్రెండ్‌ను ఇంటికి పిలిచి మరీ హత్య.. నిందితుడిని ఎన్‌కౌంటర్ చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ :**గాజియాబాద్‌లో సంచలనం సృష్టించిన సూర్యప్రతాప్ చౌహాన్ హత్య కేసులో ప్రధాన నిందితుడు అసద్ పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. బక్రీద్ రోజున జరిగిన కత్తి దాడిలో సూర్యప్రతాప్ మరణించగా.. పరారీలో ఉన్న అసద్‌పై రూ.50 వేల రివార్డును ప్రకటించారు. శనివా రం రాత్రి నిందితుడు పోలీసులపై కాల్పులు జరపగా.. తిరిగి పోలీసులు జరిపిన ఎదురుకా ల్పుల్లో అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుత ండగా.. మిగిలిన నిందితులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం డిమా ండ్ చేస్తోందిఉత్తర్‌ప్రదేశ్‌లో బక్రీద్ రోజున సంచలనం సృష్టించిన 17 ఏళ్ల సూర్యప్రతాప్ చౌహాన్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అసద్ శనివారం అర్ధరాత్రి పోలీసులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఈ ఘటన గాజియాబాద్ జిల్లాలో మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది. మే 28వ తేదీన బక్రీద్ పండగ రోజున గాజియాబాద్‌లోని ఖోడా ప్రాంతంలో సూర్యప్రతాప్ చౌహాన్‌పై అసద్, అతని అనుచరులు కత్తులతో దాడి చేశారు. తీవ్ర గాయాలపాలైన సూర్యప్రతాప్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది.

మరీ ముఖ్యంగా బక్రీద్ రోజునే హత్య జరగడంతో హిందూ సంఘాలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. ఈ కేసులో మొత్తం ఐదుగురిని నిందితులుగా గుర్తించిన పోలీసులు.. ఘటన జరిగిన వెంటనే ముగ్గురిని అరెస్ట్ చేశారు. అయితే ప్రధాన నిందితుడు అసద్ పరారీలో ఉండటంతో అతడిని అరెస్ట్ చేసేందుకు రూ.50 వేల రివార్డు ప్రకటించారు. అతడిని పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.శనివారం రాత్రి అసద్ తన అనుచరుల వద్ద నుంచి డబ్బులు తీసుకుని నగరం విడిచి పారిపోవడానికి ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఖోడా, ఇందిరాపురం పోలీస్ స్టేషన్ల సంయుక్త బృందాలు పలు ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిం చాయి. ఈ క్రమంలో బైక్‌పై వస్తున్న అసద్‌ను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా.. అతడు పోలీసులపై కాల్పులు జరిపినట్లు అధికా రులు తెలిపారు.దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరపగా అసద్ తీవ్రంగా గాయప డ్డాడు. వెంటనే ఆస్పత్రికి తరలించినప్పటికీ అప్పటికే అతడు మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. ఈ ఘటనలో ఓ పోలీసు అధికారి కూడా గాయపడగా.. అతడు చికిత్స పొందుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనాస్థలం నుంచి నాటు తుపాకీ, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అసద్‌తో పాటు ఉన్న మరో వ్యక్తి పరారీ కావడంతో అతని కోసం గాలింపు కొనసాగుతోంది.ఇదిలా ఉండగా.. అసద్ ఎన్‌కౌంటర్‌పై సూర్యప్రతాప్ కుటుంబ సభ్యులు స్పందించారు. తన కుమారుడిని ఏడుగురు వ్యక్తులు కలిసి అతి దారుణంగా హత్య చేశారని పేర్కొన్నారు. మిగిలిన నిందితులపై కూడా డిమాండ్ చేశారు.

# జూన్ 5న అస్సాం మంత్రివర్గ విస్తరణ.. 9 మందికి క్యాబినెట్‌లో చోటు.. ఈ లక్కీ ఛాన్స్ కొట్టేసిందెవరంటే?



**అస్సాం:**అస్సాంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం.. పాలనను మరింత వేగవంతం చేసేందుకు కీలక అడుగులు వేస్తోంది. రెండోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన హిమంత బిశ్వ శర్మ.. సరిగ్గా నెల రోజుల్లోపే తన మంత్రివర్గాన్ని విస్తరించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. జూన్ 5న జరగబోయే ఈ విస్తరణలో పల ువురు కొత్త ముఖాలకు, వివిధ ప్రాంతాలకు ప్రాధాన్యత దక్కనుండడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. అందుకు సంబ ంధించిన పూర్తి వివరాలు మీకోసం.అస్సాంలో వరుసగా రెండోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన హిమంత బిశ్వ శర్మ.. ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల్లోపే తన మంత్రివర్గాన్ని విస్తరించేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని నేరుగా ఆయనే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ముఖ్యంగా జూన్ 5వ తేదీన రాష్ట్ర మంత్రి మండలి విస్తరణ జరగనుందని అధికారికంగా ప్రకటించారు. అయితే ఎనిమిది నుచి తొమ్మిది మందికి సీఎం శర్మ క్యాబినెట్‌లో చోటు దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. మరి వారెవరు, ఏయే ప్రాంతాలకు చెందిన వారో మనం ఇప్పుడు తెలుసుకు ందామా ?మంత్రివర్గంలో ఛాన్స్ దక్కించుకున్న వాళ్లు వీరే..!రాజకీయ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. ఈ విస్తరణలో కొత్తగా ఎనిమిది నుంచి తొమ్మిది మంది ఎమ్మెల్యేలకు కేబినెట్ మంత్రులుగా అవకాశం దక్కుతుందని తెలుస్తోంది. ఈసారి శర్మ కేబినెట్‌లో పలు కొత్త ముఖాలు కొలువుదీరనున్నాట్లు సమాచారం. ముఖ్యంగా బరాక్ వ్యాలీ ప్రాంతం నుంచి కొత్త నాయకులకు మంత్రివర్గంలో స్థానం కల్పించనున్నారు. అలాగే ఎగువ అస్సాం ప్రాంతం నుంచి కూడా ఇద్దరు లేదా ముగ్గురు కొత్తవారిని చేర్చుకోనున్నారు. సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తూనే.. యువ నాయకత్వానికి, కొత్త ముఖాలకు సమతూకం పాటించేలా సీఎం శర్మ కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. బీజేపీతో పాటు దాని మిత్రపక్షాలైన అస్సాం గణ పరిషత్ (ఏజీపీ), బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్) నేతలకు కూడా ఈ విస్త రణలో తగిన ప్రాధాన్యత లభించ నుంది.ఏప్రిల్ 9వ తేదీన జరిగిన అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) మూడోసారి వరుసగా అధికారాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 126 స్థానాలకు గాను ఎన్డీయే కూటమి ఏకంగా 102 సీట్లు గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసింది. ఇందులో బీజేపీయే ఒంటరిగానే 82 స్థానాలు సాధించగా.. మిత్రపక్షాలైన ఏజీపీ 10, బీపీఎఫ్ 10 స్థానాల్లో విజయం సాధించాయి. అనంతరం మే 12న ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు.ప్రస్తుతం ముఖ్యమంత్రితో పాటు నలుగురు మంత్రులు మాత్రమే కేబినెట్‌లో ఉన్నారు. అందులో రామేశ్వర్ తేలి మెంట్), అతుల్ నిర్వహిస్తున్నారు.

# కేరళ సీఎంను టార్గెట్ చేస్తూ పోస్ట్ పెట్టిన ప్రిన్సిపాల్‌కు ఊరట.. సస్పెన్షన్ ఆర్డర్ వెనక్కి



**కేరళ:** ముఖ్యమంత్రి వి.డి. సతీశన్‌ను విమర్శిస్తూ ఆన్‌లైన్‌లో పోస్ట్ పెట్టారనే కారణంతో.. అట్టింగల్‌లోని గవర్నమెంట్ మోడల్ బాయ్స్ హయ్యర్ సెకండరీ స్కూల్లో ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న ఎస్. జావాద్‌పై సస్పెన్షన్ విధించారు. అయితే సదరు ప్రిన్సిపాల్ పదవీ విరమణకు రెండు రోజుల ముందే ఉన్నతాధికారులు ఈ చర్యలు తీసుకోవడంతో.. మానవతా దృక్పథంతో స్పందించిన సీఎం సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆయనపై విధించిన సస్పెన్షన్ వేటును తక్షణమే రద్దు చేయాలని ఆదేశించారు. కేరళ రాజకీయాల్లో సోషల్ మీడియా పోస్టుల చుట్టూ నడిచిన ఒక సంచలన వివాదానికి ఎట్టకేలకు శుభం కార్డు పడింది. ముఖ్యమంత్రి వి.డి. సతీశన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్‌లో అభ్యంతరకర పోస్ట్ పెట్టారనే ఆరోపణలపై సస్పెన్షన్‌కు గురైన ఒక ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఊరట లభించింది. ఆ ప్రిన్సిపాల్‌పై విధించిన సస్పెన్షన్ వేటును తక్షణమే ఉపసంహరించుకోవాలని ముఖ్య మంత్రి స్వయంగా శనివారం ఉన్నతా ధికారు లను ఆదేశించారు. ఈ నిర్ణయంతో గత రెండు రోజులుగా కేరళ విద్యా, రాజకీయ వర్గాల్లో నడుస్తున్న వివాదానికి తెరపడింది.అసలేం జరిగిందంటే?అట్టింగల్‌లోని గవర్నమెంట్ మోడల్ బాయ్స్ హయ్యర్ సెకండరీ స్కూల్లో ఎస్. జావాద్ ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. అయితే ఈయన కేరళ నూతన ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌ను ని కించపరిచేలా, అవహేళన చేసేలా ఆయన సోషల్ మీడియాలో కంటెంట్‌ను పోస్ట్ చేశారనేది ఆరోపిస్తూ.. శుక్రవారం నాడు రాష్ట్ర విద్యాశాఖ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. అయితే ప్రభుత్వ సాధారణ విద్యాశాఖ జారీ చేసిన ఆ సస్పెన్షన్ ఉత్తర్వుల్లో.. సదరు ప్రిన్సిపాల్ పెట్టిన పోస్టులు సమాజంలో తప్పుడు సంకేతాలను పంపేలా ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇలాంటి కంటెంట్ ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా, పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య రాజకీయ గొడవలు జరిగే అవకాశం ఉందని విద్యాశాఖ ఆందోళన వ్యక్తం చేసింది.ఈ వ్యవహారంపై అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సైతం గతంలో తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే సేవా నిబంధనలను సదరు ప్రిన్సిపాల్ తీవ్రంగా ఉల్లంఘించారని ఎనిమిది నెలల క్రితమే నివేదిక ఇచ్చారు. ప్రభుత్వంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ ముఖ్యమంత్రిపైనే ఇలాంటి పోస్టులు పెట్టడం క్రమశిక్షణా రాహిత్యమేనని పేరొ ్కంటూ.. ఆయనపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని చేశారు.

# పసికందును పదేపదే నేలకేసి కొట్టి చంపిన దుర్మార్గుడు.. సీసీటీవీ విజువల్స్ వైరల్




**న్యూఢిల్లీ :**అప్పటికే పెళ్లయి ఓ కుమారుడు కూడా ఉన్న మహిళను ప్రేమించాడు. అక్కడితో ఆగకుండా ఆమెను దక్కించుకోవాలని తీవ్ర ప్రయత్నం చేశాడు. ముఖ్యంగా భర్త, కొడుక్కు ఆమెను దూరం చేసేందుకు ఓ కిరాతక ప్లాన్ వేశాడు. ముందు బాబును అడ్డు తొలగిస్తే భర్త నుంచి ఆమెను ఎలాగైనా వేరు చేయొచ్చు నుకుని.. బాబను చంపాలనుకున్నాడు. అందుకోసం చాక్లెట్ ఇప్పిస్తానని చెప్పి తీసుకెళ్లి, ఎవరూ లేని చోట బాలుడిని పదే పదే నేలకేసి కొట్టాడు. ఇలా చిన్నారి చనిపోగా పారిపోయాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డు కాగా.. నిందితుడి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

సాధారణంగా ప్రేమ కోసం, ప్రేమించిన వాళ్ల కోసం ఎంతకైనా తెగిస్తుంటారు చాలా మంది. అయితే ప్రియురాలు లేదా ప్రియుడికి వేరే వాళ్లతో పెళ్లయితే మాత్రం.. ఆత్మహత్య చేసుకోవడమో లేదంటే జీవితాంతం ఆ బాధను అనుభవిస్తూనే జీవించడమో చేస్తుంటారు. ఇక ప్రేమను లైట్ తీస్కుంటే పోయిన వాళ్ల గురించి ఫీల్ అవ్వకుండా మరొకరిని పెళ్లి చేసుకుని హాయిగా జీవిస్తుంటారు. ఇప్పటి వరకు మనం ఇలాంటి కథలే చూశాం. కానీ ఇప్పుడు మాత్రం ఇంతకు మించిన ఓ కథను చూడబోతున్నాం.అదేంటంటే.. ఓ వ్యక్తి అప్పటికే పెళ్లయి ఓ కుమారుడు కూడా ఉన్న అమ్మాయిని ప్రేమించాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని కలలు కూడా కంటున్నాడు. దాన్ని నెరవేర్చుకునేందుకు ఓ దారుణానికి కూడా ఒడిగట్టాడు. ముఖ్యంగా ప్రియురాలి కొడుకును చంపేస్తే.. ఆమెను భర్తకు సులువుగా దూరం చేయొచ్చని, ఆపై తానే ఆమెను పెళ్లి చేసుకోవచ్చని అనుకున్నాడు. అనుకున్నదే తడవుగా ప్రియురాలి కొడుకును బయటకు తీసుకెళ్లి.. ఎవరూ లేని చోట నేలకేసి బాదాడు. పదేపదే కొడుతూ ప్రాణాలు తీసి పారిపోయాడు. ప్రస్తుతం ఈ దారుణానికి సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డు కాగా.. అవి కాస్తా వైరల్ అయి నిందితుడిని పట్టించాయి. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అసలేం జరిగిందంటే..?పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తర ప్రదేశ్ ఫిరోజాబాద్ జిల్లాకు చెందిన రాతి అనే మహిళకు సుమిత్ అనే వ్యక్తితో మూడేళ్ల కిందటే వివాహం జరిగింది. అయితే ఏడాదిన్నర క్రితం వీరికి ఓ బాబు కూడా పుట్టాడు. అతడికి ఆరవ్ అని పేరుగా పెట్టుకుని ప్రేమగా పెంచుకుంటున్నారు. ముద్దుగా కల్లు అని కూడా పిలుచుకుం టున్నారు. అయితే ఇదంతా బాగానే ఉండగా.. రాతిని స్థానికంగా ఉండే యువకుడైన విరాజ్ ప్రేమిసు ్తన్నాడు. ఆమెను భర్త, బిడ్డలకు ఎలాగైనా దూరం చేసి తాను పెళ్లి చేసుకోవాలని నిర్ణయి ంచుకున్నాడు. అందుకోసం ఏం చేయాలా అని చాలా రోజులుగా ఆలోచిస్తూనే ఉన్నాడు. అయితే భర్త నుంచి ఆమెను దూరం చేయడం చాలా సులువని, కాకపోతే బిడ్డను దూరం చేయడమే కాస్త కష్టమవుతుందని భావించాడు.


# పాప భీతి.. బాబాగా మారడం కోసం పురుషాంగం కోసుకున్న రైతు..



**న్యూఢిల్లీ :**భార్యకు పక్షవాతం. చాలా ఏళ్లుగా మంచానికే పరిమితం అయింది. మరోవైపు పిల్లల బాధ్యత మొత్తం తన మీదే పడింది. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్న అతడికి.. కుమార్తె పెళ్లి చేయడం మరింత భారంగా మారింది. ఈ బాధలు అన్నింటి నుంచి తప్పించుకోవాలని భావించిన అతడు బాబాగా మారాలనుకున్నాడు. అందుకోసం తన జననాంగాన్ని తీసేయాలని నిర్ణయించు కున్నాడు. ఈక్రమంలోనే తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి తన చేతులతో తానే జననాంగాన్ని కట్ చేసుకున్నాడు. ఆపై దాన్ని బావిలో పడేసి.. కుటుంబ సభ్యులకు సమా చారం అందించాడు. ఆపై ఏం జరిగిందంటే?ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు ఒక మని షిని ఎంతటి తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తాయో చెప్పే అత్యంత విచారకరమైన సంఘటన మధ్య ప్రదేశ్‌లో వెలుగుచూసింది. ఛతర్‌పూర్ జిల్లాలో ఒక 42 ఏళ్ల రైతు తీవ్రమైన ఒత్తిడి తట్టుకోలేక అనాలోచిత నిర్ణయం తీసుకున్నాడు. గొడ్డలితో తన జననాంగాన్ని తానే నరుక్కుని, ఆపై దానిని పొలంలోని బావిలో పడేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మహారాజ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం ఈ దారుణం చోటుచేసుకుంది.పాపభీతి వీడి బాబాగా మారాలానే..!బాధిత రైతు కుటుంబ బాధ్యతల నుంచి తాను భావిస్తున్న పాపభీతి నుంచి పూర్తిగా విముక్తి పొందాలని గట్టిగా నిర్ణయిం చుకున్నాడు. ఎలాగైనా సంసార జీవితాన్ని వదిలేసి బాబాగా మారిపోవాలని భావించాడు. ఈ క్రమంలోనే తన జననాంగాని ్నపాపభ రితమైనదిగా పరిగణిస్తూ.. దానిని తొలగిం ుకోవాలని నిశ్చయించు కునా డు. ఇందుకోసం శనివారం ఉదయం తన పొలంలోని బావి వద్దకు చేరుకున్న అతడు.. గొడ్డలితో ఆ నిర్దిష్ట భాగాన్ని నరికేసుకున్నాడు. అనంతరం దాన్ని బావిలోకి విసిరేశాడు. ఆపై తీవ్ర రక్తస్రావం అవుతుండగానే.. తన కుటుంబ సభ్యులకు స్వయంగా ఫోన్ చేసి జరిగిన విషయాన్ని చెప్పాడు. దీంతో షాక్‌కు గురైన కుటుంబ సభ్యులు వెంటనే పొలానికి పరుగులు తీశారు.వాళ్లు వెళ్లే సరికే సదరు రైతు రక్తపు మడుగులో పడి ఉన్నాడు. అది చూసి మరింత భయపడిన కుటుంబ సభ్యులు కన్నీం మున్నీరుగా విలపిస్తూనే.. అతడిని అత్యవస రంగా ఛతర్‌పూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై స్పందించిన ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ మనోజ్ చౌధరి.. బాధితుడికి శరీరంలో చాలా భాగం కోసుకుపోవడం వల్ల తీవ్రంగా రక్తస్రావం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం అతడి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిపుణులైన వైద్య బృందంతో అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.ఇదీ చూడండి: రెండో పెళ్లి చేసుకున్న భర్త.. కోపంతో దారుణానికి ఒడిగట్టిన భార్య

బాధిత రైతుకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అతని భార్య చాలాకాలంగా పక్షవాతం బారిన పడి మంచానికే పరిమితం అయింది. దీనికి తోడు పెద్ద కుమార్తె వివాహం జూన్ 25వ తేదీన జరగాల్సి ఉంది. ఒకవైపు అనారోగ్యంతో ఉన్న భార్య, మరోవైపు కూతురి పెళ్లి బాధ్యతలు తలపై ఉండడం, వీటన్నింటికీ తోడు కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే సాగుతు ండడంతో అతడు కొద్దిరోజులుగా తీవ్రమైన మానసిక ఒత్తిడికి, వేదనకు లోనయ్యాడు.

# పద్మనాభస్వామి ఆలయంలో వస్తువుల అదృశ్యం.. విచారణకు ఆదేశించిన కేరళ సర్కారు



**కేరళ :** కేరళలోని ప్రసిద్ధ శ్రీ పద్మనాభస్వామి ఆలయ సంపద చుట్టూ సరికొత్త వివాదం చెలరేగింది. ఆలయంలోని విలువైన వస్తువులు మాయం అయ్యాయంటూ వస్తున్న ఆరోపణలు, భద్రతా లోపాలపై సమగ్ర విచారణ జరిపిస్తామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ప్రకటించడం సంచ లనంగా మారింది. అయితే ఈ ఆరోపణలను ఏకపక్షమంటూ ట్రావెన్‌కోర్ రాజ కుటుంబం, ఆలయ కమిటీ తీవ్రంగా తోసిపుచ్చాయి. ఇలా ఇరు పక్షాల మధ్య సాగుతున్న వార్‌కు సంబంధించిన పూర్తి వివరాలు మీ కోసం.అపార దైవ సంపదకు నిలయంగా ఉన్న కేరళలోని ప్రముఖ శ్రీ పద్మనాభస్వామి ఆలయం మరోసారి వార్తల్లో నిలిచింది. ఆలయానికి చెందిన అత్యంత విలువైన వస్తువులు అదృశ్యం అయ్యాయనే వార్తలు రాగా.. అక్కడ నెలకొన్న భద్రతా లోపాల అంశం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపు తోంది. ఈ వ్యవహారాన్ని కేరళ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని.. ఆలయంలో వస్తువుల అదృశ్యం, భద్రతా వైఫల్యాలపై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కె.మురళీధరన్ శనివారం అధికారికంగా వెల్లడించారు.హోం శాఖ చర్చల తర్వాత తుది ప్రకటన..ఈ వివాదంపై దేవాదాయశాఖ మంత్రి మురళీధరన్ స్పందిస్తూ.. ఆలయ పరిపాలన కమిటీ నుంచి తాము కోరిన నివేదిక ప్రభుత్వానికి అందిందని స్పష్టం చేశారు. ఆలయ ఆస్తుల రక్షణ విషయంలో ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గదని, ఇందులో ఎవరి జోక్యాన్ని లేదా నిర్లక్ష్యాన్ని అనుమతించబోమని హెచ్చరించారు. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర హోం మంత్రిత్వ శాఖతో త్వరలోనే ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తామని, అనంతరం విచారణా కమిటీకి సంబంధించిన అధికారిక వివరాలను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సందర్భంగానే ప్రసిద్ధ శబరిమల ఆలయంలో బంగారం అవకతవకలపై స్పందించిన మంత్రి.. అక్కడ ప్రత్యేక దర్యాప్తు బృందం జరుపుతున్న విచారణ తీరు తమ ప్రభుత్వానికి ఏమాత్రం సంతృప్తికరంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే స్వయానా హైకోర్టు ఈ సిట్‌ను నియమిం చినదున.. దానిని మార్చే, రద్దు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు.పోలీసుల నివేదికపై ఆలయ కమిటీ, రాజకుటుంబం ఆగ్రహంమరోవైపు పద్మనాభ స్వామి ఆలయం నుంచి వస్తువులు మాయం అయ్యాయంటూ ఖండించాయి.

# వేగంగా దూసుకెళ్లి కంటెయినర్ లారీని ఢీకొన్న ఆటో.. ఆరుగురు కూలీలు దుర్మరణం..!




**కర్ణాటక :** కర్ణాటక సరిహద్దుల్లో ఇవాళ సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బాగేపల్లి సమీపంలో వేగంగా వెళ్తున్న ఓ ఆటో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఆటో ప్రయాణిస్తున్న ఆరుగురు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆటో పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో మరికొంత మందికి తీవ్ర గాయాల య్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పాట్‌కు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే స్థానికులు, పోలీసులు బాగేపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు, గాయపడిన వారి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ప్రమాదంతో బాగేపల్లి ప్రాంతంలో విషాద ఛాయలు అలుము కున్నాయి.

